## మాదకద్రవ్యాలు వాడి ప్రాణం మీదికి తెచ్చుకోకండి

**– మెజిస్ట్రేట్ ఎ.ఉమర్ ఫరూక్**



**తంబళ్లపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** నేటి యువత మాదక ద్రవ్యాలు ఉపయోగించి ప్రాణాల మీదికి తెచ్చుకో రాదని తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఎ.ఉమర్ ఫరూక్ ఉపదేశించారు. మంగళవారం తంబళ్లపల్లె ఆర్టీసీ బస్టాండు ఆవరణలో బాల కార్మిక మాసోత్సవాల సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లా డుతూ ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు డ్రగ్స్ అమ్మినా, కొనినా నేరమని యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లరాదని సూచించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూల నకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి చిన్నారి కచ్చితంగా బడి బాట పట్టాలని తద్వారా వారికి రాబోయే రోజుల్లో బంగారు భవిష్యత్తు ఉంటుం దని అవగాహన కల్పించారు. బాల, బాలికలను ఎవరు పనిలో పెట్టుకో రాదని వారిని బడిలో చేర్పించడానికి తమ వంతు సహకారం అందించి వారి భవిష్యత్తుకు పునా దులు వేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బం ది, ప్రజలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె ఎంపీడీవోగా సురేంద్రనాథ్



**తంబళ్లపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండల అభివృద్ధి అధికారిగా సురేంద్రనాథ్ బుధవారం బాధ్య తలు స్వీకరించనున్నారు. ఆయన శ్రీకాళహస్తి ఈవో అండ్ పీఆర్టీగా పని చేస్తూ పదోన్నతిపై తంబళ్లపల్లెకు వచ్చారు. తంబళ్లపల్లె మండల అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ గా ఉన్న ఆనందకుమార్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా కొనసాగి మండల అభివృద్ధికి కృషి చేశారు. మంగళవారం ఎంపీడీవో సురేంద్రనాథ్ ముందస్తుగా మండలం లోని పలు పంచాయతీల్లో సుడిగాలి పర్యటన చేసి పంచాయతీల పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూయ, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డిలు ఎంపీడీవో సురేంద్రనాథ్‌ను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి మండల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా మండల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆయన వెంటనే స్పందించి తంళ్లపల్లె మండల అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఇందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.

## జనజాగృతి సభను విజయవంతం చేయండి

**జిల్లా కోకన్వీనర్ అశోక్‌కుమార్**



**రామాపురం జూన్ 27, ప్రభాతవార్త** విజయవాడలో జరుగుతున్న జన జాగృతి సభను విజయవంతం చేయాలని జిల్లా కో కన్వీనర్ అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం రాష్ట్ర కోకన్వీనర్ రామాంజనేయులు ఆదేశాలతో మండలంలోని చిట్లూరు హరిజనవాడ నందు జిల్లా కోకన్వీనర్ అశోక్ కుమార్ అధ్యక్షతన కరపత్రం విడుదల చేశారు. ఈ సంద ర్భం గా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో జులై 7వ తేదీన విజయవాడ జింఖానా మైదానంలో ఎస్సీ వర్గీకరణ కోసం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మాదిగల జన జాగృతి సభను లక్షలాది మందితో విజయవంతం చేయాలని మాదిగ జాతికి పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని రేపు జరగబోవు పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాలిపోగు సాంబశివ, బాలరాజు, వెంకట రెడ్డయ్య, శ్రీకాంత్, ప్రసాద్, చిన్న రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



**దువ్వూరు, జూన్ 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన దువ్వూరు మారుతీనగర్‌లో నివసిస్తున్న పేద బ్రాహ్మణ కుటుంబానికి ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి తన దాతృత్వాన్ని చాటుకొని ఆర్థికంగా చేయూత అందించారు. గత ఏడాది దువ్వూరులోని శివాలయం పూజారి కరోనాతో తండ్రి, కొడుకును కోల్పోగా పూజారి భార్య, కూతురు తల దాచుకునేందుకు నివాసం లేకపోవడంతో స్థాని కులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి మంగళవారం రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఇంటికి కావాల్సిన సామగ్రిని కూడా అంద జేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వెంట ఉన్న వైకాపా నాయకులు అందరూ కలిసి రూ.1.50లక్షలు ఆర్థిక సాయం ఆలయ పూజారి కుటుంబానికి అందజేశారు. రూ.2లక్షలు మొత్తం ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధిత మహిళకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, అధికా రులు పాల్గొన్నారు.

## పలు హోటళ్లను తనిఖీ చేసిన అధికారులు



**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 27, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు టౌన్‌లోని సాగర్‌బార్ అండ్ రెస్టారెంట్, ఆంధ్ర కిచెన్, హైదరా బాద్ చెఫ్స్, సిప్ ఇన్ రెస్టారెంట్ అండ్ బార్ హోటళ్లలో మంగళవారం కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి షేక్ మాసూంబాషా ఆదేశాల మేరకు కడప రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీస్ అధికారులు పూల రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోకుమార్, ఏఈ వారి సిబ్బంది ప్రొద్దుటూరు డివి జన్‌కు చెందిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హరిత ప్రొద్దుటూరు మున్సిపల్ ఆఫీసర్ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ శ్రీనివాసరెడ్డి, గడోవిందంరెడ్డిలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలోని కిచెన్‌లలో పరిశుభ్రత లను గురించి ప్లాస్టిక్ నిషేధం గురించి కవర్లు వినియోగిస్తున్నందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు రూ.50వేలు జరిమానా విధించడం జరిగింది. ఆహార పదార్థాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించడం జరిగిందన్నారు. పలు హోట ళ్ల నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో జరిమానా విధించారు. క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసి వ్యాపార సంస్థల ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులను హెచ్చరించారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప లీగల్, జూన్ 27, ప్రభాతవార్త:** కడప పట్టణం చిన్నచౌకులో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను మంగళవారం కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఫుల్ అడిషనల్ ఇన్‌ఛార్జి సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి మాట్లా డుతూ పిల్లలకు అందుతున్న సదుపాయాలను, పిల్లల సత్‌ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తరగతి గదులు, హాస్టల్ గదులు, వంట గదులను పరిశీలించారు. పిల్లలు విద్య, ఆరోగ్య విషయాలపై జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రామాలయాన్ని సందర్శించిన ఆర్టీసీ ఛైర్మన్



**కమలాపురం, జూన్ 27, ప్రభాతవార్త:** కమలాపురం నియోజకవర్గం కొండాయ పల్లె గ్రామంలోని రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆర్టీసీ ఛైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డి హాజరు కాలేకపోయారు. ఈ మేరకు మంగళ వారం ఆయన ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు మల్లికార్జునరెడ్డిని సన్మానించి దేవుని ప్రతిమను బహూకరించారు.

## రఘువీరారెడ్డిని కలిసిన అల్లా బకాష్



**రాయచోటి, జూన్ 27ప్రభాతవార్త:** మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు రఘువీరారెడ్డిని తన నివాసంలో రాయచోటి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్. అల్లాబకాష్ (సిఎల్పీ) మంగళ వారం కలిశారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయనతో చర్చించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి రాబోయేది అన్ని మంచి రోజు లేనని ఆయన అన్నారు. నూతనంగా ఏర్ప డిన జిల్లా స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రాయచోటి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గురించి ఎలా ఉందని అడిగి తెలుసుకొన్నారు. రాయచోటి నియో జకవర్గంలో దాదాపు కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు మక్కువ చూపుతున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అల్లాబకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పలువురి మృతికి సుగవాసి ప్రసాద్‌బాబు సంతాపం



**రాయచోటి టౌన్, జూన్ 27ప్రభాతవార్త:** రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా మృతి చెందిన పలువురి మృతికి రాయ చోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు సంతా పం తెలిపారు. మంగళవారం రాయచోటి నియోజకవర్గంసంబేపల్లి మండలం ఎర్రగుంట్లలో శానంపల్లి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసు కున్న ప్రసాద్‌బాబు అక్కడికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పిం చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం గాలివీడు రోడ్డులో పొట్లి తిమ్మారెడ్డి భౌతికకా యాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## శ్రీనివాసరాజును పరామర్శించిన మండిపల్లి



**రాయచోటి, జూన్ 27ప్రభాతవార్త:** రాయచోటి పట్టణం తిరుపతి నాయుడు కాలనీలో గుండె ఆపరేషన్ చేయిం చుకుని విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్ రాజును రాయచోటి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళ వారం పరామర్శించారు. త్వరలో కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని సలహా ఇచ్చారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తాండాల్లో కార్డెన్ సర్చ్

**సారా, వాహనాలు స్వాధీనం**



**మదనపల్లెక్రైం, జూన్ 27 ప్రభాతవార్త** పట్టణంకు ఆనుకొని ఉన్న నక్కల దిన్నె తాండాలో ఎస్ఈబి అధికారులు మంగళవారం ఉదయాన్నే కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీ సులు ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 80లీటర్లు సారా, 30లీటర్ల కర్నాటక మద్యం, మూడు లీటర్ల లిక్కర్, నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. ఈసందర్భంగా డిఎస్‌పి కేశప్ప మాట్లాడుతూ సారా, మద్యం, అక్రమ రవాణాలు చేయరాదని అలా చేస్తే చట్టవిరుద్ధమన్నారు. మద్యం విక్రయా లు చేపట్టరాదని హెచ్చరిస్తున్నా మళ్ళీ విక్రయాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడుతామన్నారు. నక్కలదిన్నె తాండాలో పలు పర్యాయాలు తనిఖీలు నిర్వహించామని పట్టుబడిన వారే పదేపదే విక్రయాలు జరుపుతున్నట్లు చెప్పారు. నూతనంగా తనిఖీలు నిర్వ హిస్తుం డగా కర్నాటక మద్యాన్ని విక్రయిసున్నవారు పరారయ్యారని వారి పేర్లు తీసుకొని అరెస్టుకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కేసులు ఉన్నవారిపై పీడియాక్టులు పెడుతూ జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ట్రైనీ ఏఈఎస్ వినోద్‌కుమార్, సిఐలు మహబూబ్‌బాషా, మురళీక్రిష్ణ, ఎస్ఈఓ సిఐ శ్రీహరిరెడ్డి, మదనపల్లె డివిజన్ ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## మహిళ వేధింపులతో రైతు ఆత్మహత్య

**మదనపల్లెక్రైం, జూన్ 27 ప్రభాతవార్త :** తీసుకొన్న పైకం ఇవ్వకపోగా తనపైన తప్పుడే కేసు పెడుతున్న మహిళ వేధింపులు తాళలేక రైతు పోలీస్‌స్టేషన్ ఎదుటే ఆత్మహత్యకు యత్నించిన సంఘటన రామసముద్రంలో జరిగింది. బాధితుని కథనం మేరకు మండలంలని కాప్పల్లికు చెందిన రాజప్ప(47) వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. పక్కగ్రామంలో ఉన్న కళావతికి రెండు సార్లుగా రూ.80వేలు ఇచ్చాడు. ఈ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరగా ఇవ్వకపోగే తనపై కేసులు పెట్టిందన్నారు. తిరిగి ఆ మహిళ రాయచోటిలో స్పందనాలో ఫిర్యాదు చేయగా స్థానిక పోలీసులు స్టేషన్‌కు పిలిపించారు. ఇది అవమానంగా భావించి పోలీస్‌స్టేషన్ ఎదుటే పురు గుల మందు తాగి ఆత్యహత్యకు పాల్పడినట్లు బాధితుడు తెలిపారు. అతన్ని వెంటనే కుటుంబసభ్యులు 108లో మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. దీంతో విషయం తెలుసుకొన్న డిఎస్‌పి, సిఐ, ఎస్ఐలు వెంటనే వైద్య శాల వద్దకు చేరుకొని బాధితునితో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కేసు విచారణ చేసి తప్పుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు.

## ముస్లింలు బక్రీదును ప్రశాంతగా జరుపుకోవాలి

**రామసముద్రం, జూన్ 27 ప్రభాతవార్త:** మండలంలోని ముస్లిం సోదరులు బక్రీదు పండుగను ప్రశాంతంగా జరుప కోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ముస్లిం సోదరులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముస్లింలు పండగను ఆత్మీయ, ఆధారణకు ప్రత్యేక త్యాగానికి అద్దంపట్టి బక్రీదు, మతపెద్దల సూచన లతో జరుపుకోవాలని సూచించారుర. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నసురక్ష శిక్షణ ముగింపు

**రామసముద్రం, జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోని సచివాలయం 1, 2 తదితర పంచాయతీల్లో జగనన్న సురక్షపై శిక్షణ వాలంటీర్లకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి, మండల కన్వీనర్, వైస్ ఎంపిపిలు పాల్గొన్నారు. మంగళవారం మూడు పంచాయతీల్లోని గ్రామ వాలంటీర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సురక్ష కార్యక్రమంలో ఉచితంగా 11 రకాల సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణలో భాగస్వాములు కావాలి

**డాక్టర్ రమేష్‌రెడ్డి**

**పీలేరు, జూన్ 27 ప్రభాతవార్తః** కుష్టు వ్యాధిపై భయాలను విడిచి, నిర్మూలనకు అందరూ బాధ్యత వహించండి అని డాక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తలపుల పీహెచ్‌సీ లో కుష్టు లక్షణాలను తెలిపే గోడ పత్రికలను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇతర అంటు వ్యాధుల వలె కుష్టు వ్యాధి కూడా సామాన్య అంటువ్యాధి అన్నారు. నిర్ధారణ అయినా కుష్టు వ్యాధి చికిత్స సక్రమంగా తీసు కుంటే ఏదశలోనైనా నయమవుతుందన్నారు. శరీరముపై పాలిపోయిన ఎరుపు లేదా రాగి వర్ణంగల స్పర్శలేని మచ్చలు ఉంటే మీ ఇంటి వద్ద సర్వే నిర్వ హిస్తున్న సామాజిక ఆశా కార్యకర్తలకు చెప్పి వ్యాధి నిర్ధారణలో సహకరించా లన్నారు. కుష్టు వ్యాధి రహిత సమాజానికి చేయూతనివ్వండని రమేష్‌రెడ్డి ప్రజలను కోరారు.





హెలెన్ కెల్లర్ 143వ జన్మదినోత్సవం సందర్భంగా బదిరుల పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టి. దౌలత్ ఖాన్, ప్రిన్సిపాల్ మరియు కో ఆర్డినేటర్ మసూద బేగం, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాఖాపరమైన ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- వీసీ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్**



**ఓబులవారిపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** ఓబులవారిపల్లె మండలంలో 22 పం చాయతీలను శాఖాపరమైన ప్రజా సమస్య లు పరిష్కరించాలని మంగళవారం ముక్క వారిపల్లె పంచాయతీ కార్యాలయంలో కలె క్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్ పుల్లారెడ్డి అన్ని శాఖల అధికారులు పా ల్గొని నేషనల్ హైవే హెచ్‌టీసీ రెవన్యూ పరమైన సమస్యలు పరిష్కరించి అలాగే ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయా లేదా జగనన్న వసతి గృహం తదితర పనులు తీరును సమీక్ష సమావేశం వవీసీలో తెలిపారు. అన్ని విధాలా అదికారులు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరై ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీలకు ఎన్నికల కోఆర్డినేటర్‌గా విజయ్ సుశీల్‌కుమార్ నియామకం



**కడప వైద్యవిభాగం, జూన్ 27, ప్రభాతవార్త:** ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమండలం విజయ్ సుశీల్‌కుమార్‌ను తెలం గాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ పార్లమెంటు సంబంధించిన అసెంబ్లీలు ఖైరతా బాద్, బంజారాహిల్స్, నాంపల్లి అసెంబ్లీల నియోజకవర్గం సంబంధించి ఎన్నికల కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ సుశీల్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జిలు రక్ష రామయ్యకు, మమత నాగిరెడ్డికి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్క రాజు రామారావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వరిగడ్డి కుప్పకు నిప్పు

**రామసముద్రం, జూన్ 27 ప్రభాతవార్త :** ఉలపాడు పంచాయితీ భూసానికురప్పల్లెకు చెందిన రైతు రవి, తండ్రి నారాయణప్పకు చెందిన గడ్డివామి దగ్ధమైంది. ఈ గడ్డివామికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. పొలంపనుల్లో ఉండగా గడ్డివామి వద్ద పొగలు రావడంతో గమనించి వెళ్ళేసరికి పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు.

## వ్యాపార సముదాయాల్లో సిసి కెమరాలు ఉంచాలి

**రామసముద్రం, జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోని వ్యాపారస్తులు తమ తమ దుకాణాల్లో సిసి కెమరాలను అమర్చుకోవాలని విఆర్ సిఐ షాకీర్‌బాబా అన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాపారస్తులతో సమావేశం నిర్వ హించి ప్రతి ఒక్కరూ సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

**రామసముద్రం, జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోన ఊలపాడు పంచాయితీ దిన్నెపల్లెలో ఉన్న ఆదర్శ పాఠశాల లో ఈ ఏడాదికిగానూ ఖాళీగా ఉన్న 7,8,9తరగతులకుచెందిన సీట్లు అర్హులైన విద్యార్థులు అడ్మిషన్లు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ మునుస్వామినాయక్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 29లోపు సమర్పించాలని, జూన్ 30న ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు.

## బక్రీద్ పండుగకు ఎంపీని ఆహ్వానం



**పీలేరు, జూన్ 27ప్రభాతవార్తః** స్థానిక మండల కేంద్రంలో గురు వారం జరుగనున్న బక్రీద్ పండుగకు రాజం పేట పార్లమెటు సభ్యులు, ప్యానల్ స్పీకర్ వెంకటమిథున్‌రెడ్డి, పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి , ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డిని ఆహ్వానించినట్లు ముస్లీం మైనారిటీ యువ నాయకులు వేంపల్లె బావాజీ, మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బా ల్ అహ్మద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆఆమొహిద్దీన్‌లు తెలిపారు. ఈ కార్య క్రమంలో నూర్ మహమ్మద్, సయ్యద్, నౌషాద్, వల్లి, పాల్గొన్నారు.

## పనిభారాన్ని తగ్గించాలని నిరసన



**పీలేరు, జూన్ 27 ప్రభాతవార్తః** అన్నమయ్య జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్‌లకు ఆన్‌లైన్ యాప్‌లు తగ్గి ంచి పనిభారం తగ్గించాలని ఏపీ గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండు చేశారు. మంగళవారం హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం అడిషినల్ డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేసే గ్రేడ్-3 హెల్త్ సెక్రటరీస్ అందరికి 3 సంవత్సరాలు పూర్తై ఏపీపీఎస్‌సీ వాళ్ల నిర్వహించిన డిపార్టుమెంటు టెస్టులో పాస్ అయిన వాళ్లందరికి ఎస్ఆర్ రూల్సు ప్రకారం ప్రమోషన్ ఛానల్ కింద ఇవ్వబడిన ఎంపీహెచ్ఏ(ఎఫ్) గ్రేడ్-2 కి వర్తింప చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ ఫీల్డు వర్కు ఉండటం వల్ల ఏఎన్ఎమ్‌కు బయోమెట్రిక్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎన్‌సీ డీసీడీ సర్వేలో సాంకేతిక లోపాలు ఉన్న దాని సవరించమని పై అధికారులకు ఎన్నోసార్లు తెలియజేశాము. ఈమద్య కాలంలోనే యాప్‌లో సాంకేతిక లోపాలు సవరించి మేము అడిగిన నెలలు తరువాత ఇచ్చారు. అయినప్పటికి అందులో ఇంకా చాలా లోపాలు ఉన్నాయి. వాటిని సవరించి దీనిపై ఎక్కువ ప్రెజర్ పెట్టుకున్న అవి మేము ఎంత కాలంలో పూర్తిచేయగలమో పై అధికారులుగా మీరు ఆలోచించి అంత గడువు ఇవ్వాలని తెలియజేస్తున్నాను. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కష్ణప్ప, శ్రీనివాసులు, పుల్లయ్య, పాల్గొన్నారు.

## 30న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

**కేవి.పల్లె, జూన్ 27 ప్రభాతవార్తః** స్థానిక ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 30వ తేదీన రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రెడ్డి ప్రదీప్ తెలిపారు. విద్యార్తులు రాత పరీక్ష రాసేం దుకు స్థానిక ఆదర్శ పాఠశాలలో వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్తులను రాత పరీక్ష లో వచ్చిన మార్కులు ఆధారంగా మెరిట్ పద్ధతి లో డిస్ట్రిక్ట్ కమిటీ అప్రూవల్‌తో తీసుకుం టున్నట్లు ప్రిని ్సపాల్ రెడ్డి ప్రదీప్ తెలిపారు.

## సీఎం జగన్‌కు అండా నిలవాలి

**ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



**వాల్మీకిపురం, జూన్ 27 ప్రభాతవార్తః** అనేక సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతికి దోహదపడుతున్న సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అం డగా నిలవాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగ ళవారం వాల్మీకిపురం మండలం జర్రావారిపల్లె పంచాయతీ కొత్త రెడ్డివారిపల్లె, రెడ్డివారిపల్లె, వాల్మీకిపురం పట్టణం ఇందిరమ్మ కాలనీలలో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్య క్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాదాపు పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహ న్‌రెడ్డికే దక్కుతుం దని గతంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. మళ్లీ మోసపూరిత హామీలతో మేనిఫెస్టో ను చంద్రబాబు ప్రకటించారని ప్రజలు నమ్మే పరిస్తితిలో లేదన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు యధాతథంగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొరబాటున చంద్రబాబు గద్దెనెక్కితే సంక్షేమపథకాలన్నీ రద్దుచేయ డం జరుగు తుందన్నారు. పేదల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తు దష్ట్యా ప్రజలు సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ నిర్మల, సర్పంచిలుమునిభాస్కర్, గంగులమ్మ, బిడ్డల కేశవరెడ్డి, కలీమ్, నీళ్ల భాస్కర్, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, మహబూబ్‌బాసా, నాయకులు రాయుడు,ఆనంద్, విశ్వనాద్, నాగార్జున, రాజేష్, రమేష్, రఘు, శ్రీని వాసులు, నందమూరి బాల, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఏఓ హేమలత, ఏఈలు కమలాకర్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, మిథున్ చక్రవర్తి, సచివాలయ ఉద్యో గులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## ఎర్రచందనం రవాణాపై దష్టి సారించండి



**వాల్మీకిపురం, జూన్ 27 ప్రభాతవార్తః** ఎర్రచందనం రవాణాపై దష్టి సారిం చాలని పోలీసులను ఉద్దేశించి అన్న మయ్య జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు అన్నా రు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన రికార్డులను పరిశీ లించి పెండింగ్ కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎర్రచం దనం రవానాపై పోలీసులు ఓ కన్ను వేసి పెట్టాలన్నారు. పోలీసులలో చురుకు దనం పెరిగేలా రోజు వ్యాయామం చేయాలని సూచించారు. తదుపరి శిధిలావస్థ లో ఉన పోలీసు క్వార్టర్సును ఆయన పరిశీలించారు. పోలీసు క్వార్టర్సు పున : నిర్మాణ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకుపోతామన్నారు. ఈకార్యక్రమంలో సీఐ సురేష్‌కుమార్, ఎస్సై నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో మొరుసు కాపుల ప్రభంజనం

**- ఘనంగా కెంపే గౌడ జయంతి - పెద్దఎత్తున బైక్ ర్యాలీ**

**- భారీగా తరలివచ్చిన మొరుసుకాపు నాయకులు**



**బి.కొత్తకోట, జూన్ 27, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్త కోటలో మంగళవారం కర్ణాటక రాష్ట్రం ఒక్కలిగర గౌడ మూల పురుషుడు కెంపే గౌడ 514వ జయంతి ఉత్సవాలు ప్రము ఖ పారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మొరుసు కాపు నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు నుంచి పీటీఎం రోడ్డు నుండి ఆదం ఫంక్షన్ హాలు వరకు మొరుసు కాపు యువత బైక్ ర్యాలీతో బి.కొత్తకోట పట్టణం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాలులో మొరుసు కాపుల అపూర్వ కలయిక కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం నుంచి కాక తంబళ్లపల్లె, మదనపల్లి నియో జక వర్గాల నుంచి పెద్దఎత్తున మొరుసు కాపులు హాజర య్యారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూ రు మహా నగర వ్యవస్థాపకుడు కెంపే గౌడ 514వ జయంతి సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ప్రముఖ పారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో మొరుసు కాపులు 60 వేలకు పైగా జనాభా ఉన్నా అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొరుసు కాపులు తరత రాలుగా వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నా నేడు వ్యవసాయంపై గిట్టుబాటు కాక వ్యవసాయం తీవ్ర సం క్షోభం ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అలాగే పంటలను నిల్వ ఉంచుకోవడానికి ఎలాంటి కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులో లేక దళారుల చేతిలో నిలువునా మోసపోతున్నట్లు బాధను వ్యక్తం చేశారు. మొరుసు కాపులు ప్రతి ఒక్కరూ తాము ఒక్కలిగర గౌడ అని సగౌరవంగా కాలర్ ఎగ రేసుకొని చెప్పుకోవాలని ఆ విధంగా అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఒక్కలిగర గౌడల ఆత్మీయ సమావేశంలో దాదం లోకనాథ్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కదిరినాథునికోట జయచంద్రారెడ్డి, ఎంఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, కన్నెమడుగు రవిశంకర్‌రెడ్డి, మార్కిరి ఆంజనేయరెడ్డి (బాబు ెండ్డి), టి సదుం రవిచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, డీఎం మంజునాథరెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఎల్ఐసీ మద్దిరెడ్డి, తరుగు శివా రెడ్డి, బీమెగాని నాగిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, నరసింహారెడ్డి, చిటికి శివారెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, పాల్ శ్రీనివాసులురెడ్డి, తం బళ్లపల్లె నియోజకవర్గంలోని ఒక్కలిగర గౌడ (మొరుసు కాపు) సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సేవలపై జేసీ పరహాన్ అహ్మద్ ఖాన్ ఆరా

**సంబేపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** సీఎం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అందిస్తున్న 11 సేవలపై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పరహాన్ అహ్మద్ ఖాన్ మంగళవారం సంబేపల్లె గురిగింజకుంట గ్రామం మల్లూరు వాండ్లపల్లిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సురక్ష కార్యక్రమం ద్వారా 11 సేవలపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీడీవో నరసింహులు, అధికారులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బం ది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆరు మంది జూదరులు అరెస్టు

**ముద్దనూరు, జూన్ 27 ప్రభాతవార్త :** ముద్దనూరు మండలంలోని బందలకుంట గ్రామ సమీపంలో ఉన్న గంగమ్మ దేవాలయం వెనుక వైపు ఉన్న కంపచెట్లల్లో, జూదమాడుతున్న ఆరు మంది జూదరులను అరెస్టు చేసినట్లు ముద్దనూరు సిఐ నరేష్ బాబు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.8,400నగదును, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకొని, కేసు నమో దు చేసినట్లు సీఐ నరేష్ బాబు వివరించారు.

**MUNICIPAL CORPORATION KADAPA**

'ap' e-procurement Short Tender Notice. 'ap' e-procurement Tender Notice /GF/ATO/MCK dt: 27.06.2023

| S. No. | Name of the Work | No.of works | Ecv.Rs. in lakhs |
|---|---|---|---|
| 01 | General fund | 43 | 310.97 |
| | TOTAL : - | 43 | 310.97 |

02. Bid Document download Start date : 22/06/2023 @ 3.00 PM 26.06.2023
03 Bid Document download End date : 30/06/2023 @ 3.00 PM 03.07.2023
04 Bid Submission Closing Date & Time : 30/06/2023 @ 3.30 PM 03.07.2023
05. Technical Bid Opening Date : 30/06/2023 @ 4.30 PM 03.07.2023

Further details can be seen at 'e' Procutrement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Minicipal Corporation, of Kadapa, A.P.

**COMMISSIONER, Municipal Corporation, Kadapa.**

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### కౌన్సిల్ మీట్‌లో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

**మదనపల్లె, జూన్ 27 ప్రభాతవార్త :**



పట్టణంలో ప్రజల నుంచి వచ్చే ప్రజా ఫిర్యాదులపై అధికారులు, కౌన్సిలర్లు, ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్‌హాలులో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా అవసరాల మేరకు వార్డుల్లో అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగు తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంపై ప్రజల్లో అవగాహన పెంచుకోవాలన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులకు పథకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం, నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో తమ వార్డుకు వివక్షత చూపుతున్నారని పేదలు నివసించే వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఛైర్ పర్సన్ కౌన్సిల్‌లో తెలిపారు. అనంతరం అజెండాలో పేర్కొన్న అంశాలపై చర్చించి కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, ఆర్‌ఓ నాగేశ్వర్‌రావు, డిఈ శీరీష, ఏఈ స్నేహ ప్రియ, మేనేజర్ పాండురంగయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని ఆదరించండి

### రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

**మదనపల్లె, జూన్ 27 ప్రభాతవార్త :**



ప్రజలు జనసేన పార్టీని ఆదరించాలని ఆపార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. మంగళవారం పట్టణంలోని చెంబకూరు రోడ్డులో దినసరి కూరగాయల మార్కెట్‌లో జనంతో టి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనంతో టి జనసేన కార్యక్రమానికి ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందన్నారు. పార్టీ గుర్తుగా ఉన్న గాజుగ్లాసు గుర్తును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెలుతున్నామన్నారు. ముఖ్యమంత్రి తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివారు రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబానికి ముఖ్యమంత్రి తీవ్ర అన్యాయం చేశాడన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ చేపడుతున్న వారాహీ యాత్రకు విశేష స్పందన వస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేనను ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపా సురేంద్ర, గ్రానైట్‌బాబు, గడ్డం లక్ష్మీపతి, సనావుల్లా, కుమార్, నగేష్, గజ్జల రెడ్డప్ప, నాగ, నవాజ్,సత్యా పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలకు ఆరోగ్యం

### ఐసిడిఎస్ పీడి ధనలక్ష్మి

**మదనపల్లె, జూన్ 27 ప్రభాతవార్త :**



పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని బొమ్మనచెర్వు సెక్టార్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల హాజరుపట్టికను, పౌష్టికాహారాన్ని తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీకార్యకర్తలు తల్లులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించి ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రనిర్వహణపై తల్లుల నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. విధిగా కేంద్రాన్ని నడిపి పిల్లలకు పౌష్టికాహారంతో పాటు విద్యాబుద్దులు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంత్,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో ఘనంగా హెలెన్ కెల్లర్‌డే

**మదనపల్లె, జూన్ 27 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం హెలెన్ కెల్లర్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ గోపిక్రిష్ణ హాజరై మాట్లాడారు. హెలెన్ కెల్లర్ బాల్యం గురించి తెలిపారు. బుద్దిమాంద్యులకు, వికలత్వంతో బాధపడుతున్నవారికి హెలెన్ కెల్లర్ ఎంతో స్ఫూర్తిదాయకమని, వికలాంగుల కోసం, మహిళల హక్కుల కోసం సోషలిస్టు పార్టీలో చేరి పోరాటాలు చేశారన్నారు. వెలుగుస్కూల్‌లో ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. వెలుగుస్కూల్ ఉదయ్‌మోహన్ రెడ్డి చేస్తున్న సేవలు బావితరాలకు ఎంతో ఆలోచింప చేసేలా ఉంటాయని తెలి పారు. అనంతరం పిల్లలకు, వృద్దులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెలుగు స్కూల్ సెక్రటరి ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోలో విరివిగా మొక్కలు నాటండి

### బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి

**మదనపల్లె, జూన్ 27 ప్రభాతవార్త :**




పట్టణంలోని ఆర్టీసి -1, 2డిపోల పరిధిలో మొక్కలను విరివిగా నాటాలని ఏపిఎస్‌ఆర్టీసి బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు. మంగళవారం డిపోలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డిపోల ప్రాంగణంలో మొక్కలు నాటా రు. అనంతరం మాట్లాడుతూ డిపోల పరిధిల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చ దనాన్ని పెంచాలన్నారు. రెండు డిపోలలో జీపిఎస్ వర్తింప చేయుటకు బోర్డు సమీవేశాల్లో మాట్లాడుతానని తెలిపారు. ప్రతి ఉద్యోగి ఇష్టపడి పనిచేసి ఆర్టీసిని లాభాల వైపు తీసుకురావాలన్నారు. పికే ఓఆర్‌లో రెండు డిపోలు ముందంజలో ఉండడంపై అభినందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వతోముఖాభివృద్దిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**మదనపల్లెక్రైం, జూన్ 27 ప్రభాతవార్త**



విద్యార్థుల సర్వతోముఖాభివృద్దిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జడ్పిఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమం తప్పకుండా రోజూ పాఠశాలలకు పంపించా లన్నారు. పిల్లల అభ్యసనం వారి స్థాయిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశాలు

**కమలాపురం, జూన్ 27, ప్రభాతవార్త:**

కమలాపురం మండల కేంద్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతులలో ఖాళీలను భర్తీ చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తుల సమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోని విద్యార్థులు కూడా నేరుగా పరీక్ష రాయవచ్చని ఆమె తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఆదార్‌కార్డు, కుల ధ్రువీరణ పత్రాల నకలు తమ వెంట తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని ఎస్సీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మిట్స్‌లో ఎంఎస్‌ఎంఈ దినోత్సవం

**కురబలకోట, జూన్ 27 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంఎస్‌ఎంఈ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగాజరుపుకొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్ మాట్లాడుతూ మన దేశ అభివృద్ధికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎంతో ముఖ్యమన్నారు. ఆర్థిక ప్రోత్సాహకాలతో పాటు నాణ్యమైన ఉత్పత్తి ఎంతో అవసరమని, అంతర్జాతీయ రంగాలలో మార్కెటింగ్ మెలకువలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్, అకాడమిక్ అడ్వయిజర్, డీన్‌లు పాల్గొన్నారు.

## 4వ రోజుకు శ్రీసద్గురు సమర్థ నారాయణ స్వామి ఆరాధనోత్సవాలు

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 27, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఉప్పరపల్లె క్షేత్రం శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమములో శ్రీ సద్గురు సమర్థ నారాయణ మహరాజుల వారి 33వ ఆరాధనోత్సవాలలో భాగంగా మంగళవారం 4వ రోజు శ్రీ ప్రతాప మారుతీ స్వామి వారికి, శ్రీ పంచలింగేశ్వర స్వామి వారికి, శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి, మహన్యాసపూర్వక ఏకాదశ వారి రుద్రా భిషేకం, శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారికి మహనారాయణ భిషేకం లక్ష్మీనరసింహ స్వామి వారికి శాంతి కల్యాణ మహోత్సవం, శ్రీ చండీ, శ్రీదత్త, శ్రీ ధన్వంతరీ శ్రీ మహానారాయణ వాహనములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాద, అన్న ప్రసాదములు స్వీకరించారు. ఆశ్రమ అధిపతి గోపాల స్వామి వారి ఆధ్వర్యంలో పై కార్యక్రమాలన్ని నిర్వహించడం జరిగింది. ఆశ్రమం నందు 5 రోజులుగా జరుగుతున్న శత చండీయాగం ఈనెల 28వ తేదీ మహా పూర్ణాహులు నిర్వహించబడు నన్నారు. భక్తాలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.

## వైవీయూలో దూర విద్యాకోర్సుల ఏర్పాటుకు బోర్డు సభ్యుల పరిశీలన

**యోగివేమన జూన్ 27, ప్రభాతవార్త:**

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2023- 24 విద్యా సంవత్సరం నుంచి దూరవిద్య కోర్సులు ప్రారంభానికి వర్చువల్ విధా నంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డు (న్యూఢిల్లీ) సమావేశం నిర్వహించింది. ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ విశ్వవిద్యాలయంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి గల అనుకూలనాలను వివరించారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ వైవియు డైరెక్టర్ ఆచార్య కే కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దూరవిద్య కోర్సుల నిర్వహణకు అవసరమైన సిలబస్, అధ్యాపకులు, మౌలిక వసతులు గురించి వివ రించారు. వైవియూలో ఈ విద్యా సంవత్సరం నుంచి 7 అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు ,9 పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల కోర్సుల ప్రారంభానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డ్ న్యూఢిల్లీ ప్రతినిధులు ఘోష్, జయలక్ష్మి వర్చువల్ విధానంలో పరిశీలించారు. సమావేశం ముగింపు సందర్భంగా వారి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో కుల సచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి, ఉప సంచాలకులు డాక్టర్ శ్రీధర్ బాబు, సహాయ సంచాలకులు డాక్టర్ శ్యామ్ స్వరూప్, ఆచార్యులు సహచార్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## చక్కగా చదువుకోవాలి

### విద్యార్థులతో వైస్‌ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్

**యోగివేమన జూన్ 27, ప్రభాతవార్త:**



యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ (బయోటెక్నాలజీ, ఎర్త్ సైన్స్) సెకండ్ సెమిస్టర్ తరగతులకు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. తరగతులు ఎలా జరుగుతున్నాయి, క్లాసులు అర్థమవుతున్నాయా వంటి వివరాలు విద్యార్థుల నుంచి స్వీకరించారు. రెగ్యులర్‌గా, నిర్ణీత సమయానికి క్లాసులకు రావడం, సందేహాల నివృత్తి చేసుకుంటూ చక్కగా చదువుకోవాలని తెలిపారు. క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠ్యాం శాలు అర్థమవుతున్నాయని, క్లాసులు రెగ్యులర్‌గా జరుగుతున్నాయని విద్యార్థులు సమాధాన మిచ్చారు.

## వైసీపీ చెప్పేది ఒకటి.. చేసేది మరోటి..

### - టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జిలానీ బాషా

**కడప వైద్యవిభాగం, జూన్ 27, ప్రభాతవార్త:**



ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ పార్టీ చెప్పేది ఒకటి, చేసేది మరొకటని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జిలానీ బాషా మండిపడ్డారు. రెండో భాష అయిన ఉర్దూ భాషను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడాన్ని ఆయన తీవ్ర స్థాయిలో తప్పు పట్టారు. కడప నగరంలోని కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన పలు సూచిక బోర్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిలానీ బాషా మాట్లాడుతూ సీఎం సొంత జిల్లాలో రెండో భాష అయిన ఉర్దూను విస్మరించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో భాష ఉర్దూను ప్రకటించి గెజిట్ విడుదల చేసినా ప్రభుత్వ అధికారులు తుంగలో తొక్కారని ఆరోపించారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన నగర వీధుల సూచిక బోర్డులలో రెండో భాష అయిన ఉర్దూను లిఖించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ హమీద్ బుఖారి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్‌లో ఉన్న ఎర్రమట్టిని తొలగించాలి : సీపీఎం

**జమ్మలమడుగు, జూన్ 27, ప్రభాతవార్త:**

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్‌లో అధికారులు ఎర్రమట్టిని వేయడం కారణంగా ఆటో కార్మికులకు ఆటో స్టాండ్‌లో ఆటోలు నిలుపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని వెంటనే అధికారులు ఎర్రమట్టిని తొలగించాలని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆటో స్టాండ్ పరిశీలించి తహసీల్దార్ గుర్రప్పకు వినతిపత్రం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు దాసు, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, నరేంద్ర, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాం : ఎమ్మెల్యే

**దువ్వూరు, జూన్ 27, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరు సచివాలయం-2లో ఎక్కువగా మౌలిక సమస్యలు న్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తామని శాసన సభ్యుడు ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మారుతీవీధి, మద్దుపాలెం, వీరారెడ్డిపేట, కాకతీయ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈయన పర్యటనలో గ్రామస్థులు డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని మురికి కాలువ వల్ల నీరు నిలబడి దోమలు ఎక్కువ కావడంతో రోగాలు వస్తున్నా యన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సిమెంటు రోడ్లు వేయాలని కోరగా ఈ సచివాలయ పరిధిలో ప్రభుత్వం రూ.20లక్షలు కేటాయిం చిందని వాటితో రోడ్లు వేస్తామన్నారు. పలు సమస్యలను ప్రజల నుంచి తెలుసు కొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కేవలం వృద్దులకు, వికలాం గులకు, వితంతువులకు రూ.4కోట్లు పెన్షన్లు అందించామని తెలిపారు. సంక్షే మంతో పాటు అభివృద్ధికి సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, సర్పంచ్ చెంద్రాయుడు, ఓబుల్ కొండారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బాషా, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు జూన్ 27, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆయన తనయుడు కొండారెడ్డి మనుమడు అమల్ ప్రకాష్ రెడ్డిలతో కలిసి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చంద్రబాబుతో చర్చించినట్లు వరద అభిమానులు పేర్కొంటున్నారు. మాజీ ఎమ్మెల్యే వరద చంద్రబాబు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది ఎందుకంటే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థిత్వానికి టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు లు పోటీలు పడుతున్న నేపథ్యంలో వరద చంద్రబాబు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది చివరకు టిడిపి అధిష్టానం ఎమ్మెల్యే బరిలో ఎవరిని కేటాయిస్తుందో వేచి చూడాల్సిందే.

## వైసీపి శ్రేణులకు అండగా నిలవడం నా బాధ్యత

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

**ప్రొద్దుటూరు జూన్ 27, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వైసీపీ కుటుంబ సభ్యులకు అండగా నిలవడం తన బాధ్యతని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పెద్ద శెట్టి పల్లె కు చెందిన వైసీపీ గృహ సారథి దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించి అతని భార్య షేక్ మెహనాజ్ ను ఆదుకుంటా మన్న మాటను నిలబెట్టుకుంటూ మంగళవారం వారి పిల్లలు చదువుకునే పూజ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చేరుకొని ఆయన ముగ్గురు పిల్లలు 10 వరకు చదువుకునే విధంగా మొత్తం తొమ్మిది లక్షల 33 వేల రూపాయల ఫీజులు యాజమాన్యానికి చెల్లించారు. దస్తగిరి కూతురుకు 10 లక్షల బాండు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద వశాత్తు చనిపోయిన వైసిపి కార్యకర్తల కుటుంబాల అండగా నిలుస్తుందని పేర్కొ న్నారు. చిన్నవయసులో ఉన్న భార్య మేకనాజ్ భర్త దస్తగిరి చనిపోవడం విషాదకర సంఘటనగా ఆయన అభివర్ణించారు. పిల్లల చదువుల కోసం పూర్తి ఫీజు చెల్లించామన్నారు. వారి అమ్మాయికి 10 లక్షల బాండు పత్రాన్ని కూడా అందజేశామన్నారు. ఈ సందర్భంగా షేక్ మెహనాజ్ మాట్లాడుతూ తన భర్త దస్తగిరి మరణించి తాను ఎంతో దుఃఖంలో ఉండగా నేనున్నా నంటూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన కుటుంబానికి అండగా నిలిచారని భావోద్వేగంతో పేర్కొన్నారు. మా కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గుర్తించుకుంటానని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగ రాజు రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుల్ రెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాసేవలు, సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష

**ప్రొద్దుటూరు జూన్ 27, ప్రభాతవార్త**

11 రకాల ప్రజాసేవలను ఉచితంగా అందించడం, అర్హత ఉండి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరని ప్రజా సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె గ్రామ సచివాలయంలో గ్రామ వాలంటీర్లకు గృహ సారథులకు సచివాలయ కన్వీనర్లకు జగనన్న సురక్ష కార్యక్రమ శిక్షణా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డు సమస్య వల్ల రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్న ప్రశ్న ఉత్పన్నమైందన్నారు. గతంలో ప్రజా సాధికారిక సర్వే లో అందరూ కుటుంబ సభ్యులు కలిసి ఉంటున్నట్లు చూపగా కుటుంబ సభ్యులలో విడివిడిగా రేషన్ కార్డు తీసుకున్న సంక్షేమ పథకాలు అందలేదన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఆ సమస్యలను అధిగమించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంక్షేమ పథకాలు ఉచితంగా అందించే సేవలు వివరా లన్నీ ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని ముందుగా చెప్పిన తేదీలో వారి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ మునివర ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ మరియు రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి ప్రొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి తొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఇరువురు చైన్‌స్నాచర్లు అరెస్ట్

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 27, ప్రభాతవార్త:**



ఇరువురు చైన్ స్నాచర్లను అరెస్టు చేసినట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు ప్రొద్దుటూరు టౌన్ ఇస్లాంపురం ఎదురుగా ఉన్న మిఠాయి అంగడిలో కూర్చొని ఉన్న బాధితురాలిని ఇరువురు యువకులు మాటలతో మభ్యపెట్టి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన వారిపై ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ మేరకు మంగళవారం ఉదయం రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు బాధితురాలి మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లిన ప్రొద్దుటూరు టౌన్ మట్టి మసీదు వీధికి చెందిన షేక్ ఇర్ఫాన్, పెన్నానగర్‌కు చెందిన ఠాగూర్ నాయక్‌ను వన్‌టౌన్ ఎస్సై జి.అమర్‌నాథ్‌రెడ్డి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 27, ప్రభాతవార్త:**



హైదరాబాదులో తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ రాజకీయాలపై చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు 30 నిమిషాల పాటు జరిగిన చర్చలు పలు విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. తెదేపా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబునాయుడు తెలిపారన్నారు.

## మసీదులో ఉచిత వైద్య శిబిరం

**కడప వైద్యవిభాగం, జూన్ 27, ప్రభాతవార్త:**



కడప నగరం ఏడురోడ్ల కూడలి వద్ద ఉన్న మసీదు ఆవరణలో హోలిస్టిక్ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆల్ హజ్ అబ్దుల్లా సాహెబ్ ఆధ్వర్యంలో కార్డియాలజీ కన్సల్టేషన్ అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. హోలిస్టిక్ ఆసుపత్రి వైద్య నిపుణులు డా.ఎండీ నవీన్ అహ్మద్ రోగులను పరీక్షించి మందులు ఇచ్చారు. వంద మంది ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ, టుడీ ఏకో పరీక్షలు చేసి రోగులకు సలహాలు ఇచ్చి మందులు అందజేయడం జరిగింది.

## హత్య కేసులో ఇరువురు అరెస్ట్

**కమలాపురం, జూన్ 27, ప్రభాతవార్త:**

కమలాపురం టౌన్ దర్గా వీధికి చెందిన షేక్ మహ్మద్ జహీర్ సాహెబ్ (27) ఈనెల 17వ తేదీ రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య షేక్ యాస్మిన్, అత్త షేక్ టప్పా ఖాదీరున్నీసాలు హత్య చేసినట్లు కమలాపురం సీఐ సత్యబాబు తెలిపారు. ఈ మేరకు వారిని మంగళవారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆయన, స్థానికుల వివరాల మేరకు మృతుడు షేక్ మహ్మద్ జమీర్ సాహెబ్ తన అత్త గారింట్లోనే నివసించే వారు. ఇతనికి మద్యం అలవాటుతో పాటు వేరే అక్రమ సంబంధాలు పెట్టుకొని అతని భార్య షేక్ యాస్మిన్, అత్త టంప్పా ఖదీరున్నీసాలతో గొడవ పడుతుండే వాడు. ఈ నేపథ్యంలో ఈనెల 17వ తేదీ రాత్రి షేక్ జహీర్ సాహెబ్ ను వారిరువురు గొంతుకు తాడు బిగించి, తలపై దిండు అదిమి ఊపిరి ఆడకుం డా హత్య చేశారన్నారు. అందరికి మద్యం సేవించి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు అనుమానాస్పదం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా వారు హత్య చేసినట్లు నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. ఈమేరకు వారిని విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కమలాపురం ఎస్సై కె.చిన్నపెద్దయ్య కేసును చేధించడంలో కృషి చేసినందుకు అభినందించారు.

## డాక్టర్ పల్లా భాస్కర్‌కు మాతృవియోగం

**కడప వైద్యవిభాగం, జూన్ 27, ప్రభాతవార్త:**



ప్రముఖ వైద్య నిపుణులు డా.పల్లా భాస్కర్ తల్లి పల్లా లక్షుమ్మ(85) సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం కడప నగరం క్రిస్టియన్ లైన్ లోని స్వగృహంలో ఆమె మృతదేహాన్ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ఉపాధ్యక్షులు సుంకేసుల ఖాదర్ బాషా, నగరంలోని డాక్టర్లు గంజికుంట తిరుమలరావు, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర శాఖ అధ్యక్షులు కల్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు వెల్పుల ఉత్తన్న, వేల్పుల వెంకటలక్షుమ్మ, పల్లా బాలచౌడన్న, పబ్బులేటి వెంకటరమణ, పట్టుపోగుల రాము, బండి కృష్ణయ్య, సంఘం నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.

## పెంచిన విద్యుత్తు ఛార్జీలు ఉపసంహరించుకోవాలి

**కడప వైద్యవిభాగం, జూన్ 27, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలను నిరసిస్తూ కడప విద్యుత్తు భవన్ దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ కార్యదర్శి ఎస్.ఎ.అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపీసీసీ కార్యదర్శి బండి జకరయ్య మాట్లాడుతూ గతంలో రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకొనే భాగంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత వరకు ఎలాంటి విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని చెబుతూ మొట్టమొదటి సంతకం విద్యుత్తు ఫైల్‌పై పెట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. తద్వారా ఆయన అధికారంలో ముఖ్యమంత్రిగా కొనసాగినంత కాలం విద్యుత్తు ఛార్జీలు పెంచిన దాఖలాలు లేవు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోగా ఇప్పటికీ అధికారం చేపట్టి 4 సంవత్సరాల కాలంలో ఏడు సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. సర్దుబాటు ఛార్జీలు, సర్ ఛార్జీలు, ట్రూఅప్ లాంటి అనేక రకాల ఛార్జీలు ప్రజలపైన మోపి ఎనలేని భారాలు మోపినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఇస్తున్నదేమో తక్కువ, దోచుకుంటున్నదేమో ఎక్కువగా ఆయన పరిపాలన సాగుతోందని ఇదే పరిస్థితి కొనసాగితే రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని కనుక జగన్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు మడమ తిప్పకుండా మాట తప్పకుండా పెంచిన విద్యుత్తు ఛార్జీలు తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. ఏపీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రజా సంఘాల నాయకులు అవ్వారు మల్లికార్జున, దస్తగిరి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోర్ల శ్రీనివాసులు, శ్యామలా దేవి, ప్రసాద్, అషిరప్, కుళాయప్ప పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి

**కడప వైద్యవిభాగం, జూన్ 27, ప్రభాతవార్త:**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సంఘ సేవకురాలు దేశం గర్వించదగ్గ మహిళ, సంఘ సంస్కర్త బీసీల ఆశాజ్యోతి జ్యోతీరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాన్ని ఆర్టీసీ బస్టాండు-అప్సరా రోడ్డు - బైపాస్ సర్కిల్ మూడు రోడ్ల కూడలిలో ప్రతిష్టించేందుకు అనుమతి మంజూరు చేయాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు కలెక్టరు విజయరామరాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు సావిత్రి బాయి పూలే కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ముఖ్య సలహాదారు సుంకేసుల ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను కాపాడాలి..

**కడప ఎడ్యుకేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను దోపిడీకి గురి చేస్తున్నారని వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని మదనపల్లె పట్టణంలో ఉన్న ఢిల్లీ పబ్లిక్ పాఠశాల, రైల్వేకోడూరు విజడమ్ పాఠశాల 2వ బ్రాంచ్ సీబీఎస్ఈ అనుమతి లేకపోయినా రాజంపేట పట్టణంలో శ్రీసాయి విద్యాలయ పాఠశాల, చిట్వేలి శ్రీ సాయి వికాస్ పాఠశాల ఒక బ్రాంచ్ అనుమతి ఉంటే తమ ఇతర రెండు బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకున్నారని అనుమతి లేకపోయినప్పటికీ విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అబద్దాలు చెబుతూ వారిని మోసం చేస్తూ వేలాది రూపా యలు ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు పూర్తి చేశారని హాస్టల్ అనుమతి లేకపో యినా హాస్టల్ కూడా ఏర్పాటు చేసుకున్నారన్నారు. అనంతరం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ వెంకట కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకులు స్వరూప్ తేజ, అశోక్, చరణ్, సమద్, షాహబాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**కడప ఎడ్యుకేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆర్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. కడప నగరంలోని స్థానిక మున్సిపల్ హైస్కూలు ప్రాంగణంలో మంగళవారం హాస్టల్ విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో కొన్ని హాస్టళ్లను చూసుకున్నట్లయితే రెగ్యులర్ వార్డెన్ లేకపోవడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం అందలేదన్నారు. కొన్ని హాస్టళ్లలో అయితే మినరల్ వాటర్ సౌకర్యం కూడా లేకుండా బోరులో వచ్చే నీళ్లు తాగి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు అకౌంట్‌లో పడుతుందని ప్రభుత్వం చెబుతోంది కానీ విద్యార్థులకు అకౌంట్‌లో పడిందా లేదా తెలియక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతూ తలకు నూనె, షాంపూ, ఒంటికి సబ్బు తెచ్చుకునే పరిస్థితి లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. కావునా ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాస్మొటిక్ ఛార్జీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ నాయకులు హరి, సాంబ, కిరణ్, హాస్టల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ఇంటి వద్దకే సేవలు

- వాలంటీర్ సర్వేను పరిశీలించిన కలెక్టర్

గాలివీడు, జూన్ 27(ప్రభాతవార్త):



ఇంటి వద్దకే వచ్చి ప్రభుత్వ సేవలు అందించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. మంగళవారం గాలివీడు మండలం ప్యారంపల్లెరెడ్డిగారిపల్లెలో జగనన్న సురక్ష వాలంటీర్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ని ఇళ్లు సర్వే చేశారు, సర్వీస్ రిక్వెస్ట్ ఎంత మంది అడిగారు, టోకన్ జనరేట్ చేశారా వంటివివరాలను వాలంటీర్లను, ఎంపిడివోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ వాలంటీర్ మీ గ్రామంలో సర్వేపై దండోరా వేయించారా అని ప్రశ్నించగా మాకు ముందుగానే సర్వే గురించి వాలంటీర్ తెలియజేశారని సమాధానమిచ్చారు. క్షేత్రస్థాయిలో పెన్షన్ పంపిణీ, వైఎస్ఆర్ రైతు భరోసా, చేయూత వంటి పథకాల అమలుపై ఆరాతీశారు. అర్హత ఉండి లబ్ధిపొందని వారిని గుర్తించి కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కారం చేయుటకు అవసరమైన పత్రాలను సేకరించి టోకెన్లు అందిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ - అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ

బద్వేలు, జూన్ 27 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగుళూరు వారి సహకారంతో మంగళవారం శీలంవారిపల్లె ఎంపీపీ పాఠశాలలోని సుమారు 35 మంది విద్యార్థులకు అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ చేతుల మీదుగా విద్యా సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ ఎస్ఐ వెంకటరమణను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మానుగుంట రవి శంకర్ మరియు ఉపాధ్యాయులు సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు ఎస్ఐ వెంకటరమణ విద్యా విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలని, విద్యార్థులు చిన్న వయసు నుండే బాగా కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యా సామాగ్రి వితరణ చేసిన తిరుమల ట్రస్ట్ వారిని అభినందించారు. గోపవరం ఎంఈవో రఘురాములు పాల్గొని, వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తిరుమల ట్రస్ట్ వారు సహకరించడం ఎంతో సంతోషకరమని, ఈ విధంగా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న నాయకులను పరామర్శించిన టిడిపి నేత మండిపల్లి

చిన్నమండెం, జూన్ 27ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపల్లి గ్రామం, (మండిపల్లి నాగిరెడ్డి రిజర్వాయర్) దగ్గర కురవపల్లికి చెందిన మాజీ సర్పంచ్ సి. రామిరెడ్డి, పొలిమేరపల్లె గ్రామ బెస్తపల్లికు చెందిన మాజీ సర్పంచ్ నాగులయ్య కుమారుడు శివను మంగళవారం రాయచోటి నియోజక వర్గం టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. రామిరెడ్డికి ఇటీవల హార్ట్ సర్జరీ చేశారు. అలాగే శివ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకుని ఆయన వారి ఇంటివద్దకు వెళ్లి ఆయను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివయ్య నాయుడు, సుధాకర్‌రెడ్డి, అంజి, శంకర, రియాజ్, వెంకటేష్, టైలర్ శివ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు విద్యా సామాగ్రి వితరణ

బద్వేలు అర్బన్, జూన్ 27 ప్రభాతవార్త :



పట్టణంలో షాలోమ్ అనాధాశ్రమంలో ఉండే తల్లీ, తండ్రి లేని అనాధ పిల్లలకు మంగళవారం ఎన్ఎస్‌యుఐ స్టూడెంట్ యూనియన్ గౌతమ్ కళాశాల వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ బద్వేలు నియోజక వర్గ అధ్యక్షులు జీవన్ కుమార్, గౌతమ్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ రెడ్డి మరియు వెంకటేష్, గోపాలకృష్ణ, ప్రవీణ్ చేతుల మీదుగా విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు జీవన్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యా దానం చాలా గొప్పదని, అలాంటి విద్యకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేయడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అనాధ పిల్లలు అనే భావన లేకుండా కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. మీ చదువుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని తాము అందజేసేందుకు కూడా కృషి చేస్తామన్నారు. అనంతరం అనాధ పిల్లల బాగోగులు చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు దేవసుధాను వారు అభినందించారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాల సర్వతోముఖాభివృద్ధి

- ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి




సంబేపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:

తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు డా.మడితాటి నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 300 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందిస్తే పాఠశాల అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు వంటి పథకాలకు రూ.వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందవన్నారు. అదృష్టాన్ని నమ్ముకుంటే కోటీశ్వర్లు కారని, కష్టపడి చదువుకుంటేనే అవుతారని సీఎం జగన్ నమ్మారని బైజూస్ కంటెంట్‌తో కూడిన డిజిటల్ విద్యా బోధన 3వ తరగతి నుంచి టోఫెల్, జగనన్న ఆణిముత్యాలు విద్యార్థుల పాలిట వరమన్నారు. విద్యకు ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ఈ రాష్ట్ర ఆస్తి అని సీఎం భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల పిల్లల భవిష్యత్తు

లక్కిరెడ్డిపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:



తల్లిదండ్రులకు ప్రోత్సాహం వలన పిల్లల భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జేపీ మోడల్ స్కూలులో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్య మం అందుబాటులో ఉందని ఈటీఎస్‌తో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఉన్నత ఉద్యోగాలు సాధించుకోవచ్చన్నారు. 2021-22 నుంచి 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అందిస్తోందని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ లక్ష్మీదేవి, వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమా ర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

- ప్రముఖ పారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డి

బి.కొత్తకోట, జూన్ 27, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తేనే నిరుద్యోగులు బయట ప్రాంతాలకు వలస వెళ్లకుండా నివారించవచ్చునని ప్రముఖ పారిశ్రామికవేత్త కదిరి నాయనకోట జయచంద్రారెడ్డి అన్నారు. బి.కొత్తకోటలో మంగళవారం మొరుసు కాపు రెడ్డి (వక్కలిగర గౌడ) సమావేశంలో పాల్గొన్న ఆయన స్థానిక నియోజకవర్గంలోని మొరుసు కాపుల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోవర్గంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఇక్కడ ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యను తీర్చవచ్చన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే ఈ దళారుల చేతిలో మోసపోకుండా కట్టడి చేయవచ్చన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. నియోజకవర్గంలో మొరుసుకాపులకు బిసి బి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయమన్నారు. మొరుసు రెడ్డిలకు బీసీ బి సర్టిఫికెట్లు ఇస్తే చదువుకొనే పిల్లలకు ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మొరుసు కాపు నాయకులు ఎం.ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ఎల్ఐసీ మద్దిరెడ్డి, దేవరింటి చిన్నబాబురెడ్డి, దాదం లోకనాథరెడ్డి, మస్తాన్‌రెడ్డి, మొరుంపల్లి రమేష్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, నాగిరెడ్డి, శంకర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, తరుగు శివారెడ్డి, రవిచంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, శివారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని పాలించే సత్తా బిజెపికే ఉంది

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట శివ నారాయణ

రాయచోటి టౌన్, జూన్ 27, ప్రభాతవార్త:



భారతదేశ అని పరిపాలించే సత్తా భారతీయ జనతా పార్టీకే ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట శివ నారాయణ అన్నారు. రాయచోటి పట్టణం సాయిబాబా గుడి సమీపంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన బిజెపి బహిరంగ సభలో వెంకట శివ నారాయణ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన చూసి ప్రపంచ దేశాలు ఆయన సేవలను మెచ్చుకుంటున్నాయన్నారు. సమావేశంలో నాసా ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రయోద ప్రజల అభ్యున్నతి కోసం కులం మతం పార్టీలు చూడకుండా అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రి పని చేస్తున్నారని చెప్పారు. 9 సంవత్సరాల కాలంలో ఎక్కడా అవినీతి అక్రమాలకు కుంభకోణాలు లేకుండా బిజెపికి పార్టీకి ఎలాంటి మచ్చ లేకుండా పాలన కొనసాగుతుందన్నారు సమావేశంలో రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ అరమాటి శివగంగ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలన ప్రజలకు ఎంతో మేలు చేకూర్చున్నన్నారు. కరోనా సమయంలో ప్రజల కోసం కోట్ల రూపాయలు ఏం చేసి కరోనా ఇంజెక్షన్లు అయితే సబ్సిడీ బియ్యం అందజేస్తున్నారని, పేద ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్ర అన్నారు సమావేశంలో బిజెపి నాయకులు ప్రసంగించారు, ఈ కార్యక్రమానికి రాయచోటి అసెంబ్లీ పరిధిలోని బిజెపి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## జీపు జాతాను జయప్రదం చేయండి

జమ్మలమడుగు, జూన్ 27, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ సమస్యలపై జులై 10, 11 తేదీల్లో జరిగే 36 గంటల దీక్షను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ సెంటర్లకు జీపు జాత వెళ్లడం జరిగింది. దానిని ఉద్దేశించి సీఐటీయూ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం రూ.26వేలు వేతనం ఇవ్వాలని సెంటర్ అద్దెలు పెంచాలని కూరగాయల బిల్లులు చాలా తక్కువగా ఇస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 10వ తేదీన 36 గంటల ధర్నా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగుతుందని ఈ ధర్నాకు జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

- మండల వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, జూన్ 27, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి క్షేత్రస్థాయిలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా రైతులకు అందుబాటులో ఉండి అన్ని విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రతి సందేహాన్ని రైతులకు నివృత్తి చేయాల్సిన బాధ్యత మీ అందరిపైనా ఉందని తెలిపారు. రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం సందర్భంగా ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా ఆర్‌బీకేలలో అందుబాటులో ఉంచాలన్నారు. మండలానికి చిరు సంచులు పథకం కింద కొర్రలు ఎస్.ఐ.ఎ.3156 రకం 100 కిట్లు వంద శాతం ఉచితంగా వచ్చాయని తెలిపారు. అలాగే నువ్వులు 20 కిట్లు ఉచితంగా వచ్చాయని తెలిపారు. సాగు చేసే రైతులకు ఉచితంగా అందజేస్తామన్నారు. అలాగే వేరుశనగ పంట సాగు చేసే రైతులకు 40 శాతం రాయితీలో అందజేస్తామని తెలిపారు. ప్రతి రోజూ సీఎం యాప్ అప్‌డేట్ చేయాలని అలాగే వైఎస్ఆర్ యాప్ అప్‌డేట్ చేయాలని కోరారు. కష్టం హైరింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను వైఎస్ఆర్ యాప్‌లో సీహెచ్‌సీ వివరాల్ని నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులపై దాడి అమానుషం

గాజుల ఖాదర్ భాష

రాయచోటి టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :



వైసిపి నేతలు కళ్లం హరికృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి దళితులపై దాడికి పాల్పడటం అమానుషమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా అన్నారు. జగన్ ప్రభుత్వం దళితులపైకి కాలకేయులను వదిలారని ప్రకటనలో ఆయన తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైసిపి నాయకులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నా చర్చల పేరుతో దళితులపై దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. కంతేరు పంచాయతీలో పారిశుధ్య పనులు చేయడమే తప్పా? అని ప్రశ్నించారు. దాడి చేసిన వారిని వదిలిపెట్టి దాడికి గురైన వారిపై కేసులు పెట్టడమేంటన్నారు. జగన్ పాలనలో దళితులు రెండో తరగతి పౌరుల్లా బతకాల్సిన దుస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. దళిత మంత్రులు, ఎమ్మెల్యేలకు ఈ దాడులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దళితులపై జరిగిన దాడులపై సిఎం ఎందుకు స్పందించడం లేదని ఇంతవరకు నేరస్తులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ఆయన విమర్శించారు.

# ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నాం

ప్రభుత్వ పథకాలే తమను గెలిపిస్తాయి : ఎంపి, ఎమ్మెల్యే

పుల్లంపేట, జూన్ 27 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని, ప్రభుత్వ పథకాలే తమను గెలిపిస్తాయని రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దళవాయిపల్లె గ్రామ పంచాయతీలో గడప గడపకు కార్యక్రమాన్ని ఆయన రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపిపై జనసేన అధినేత పవన్ విమర్శలపై స్పందించారు. పవన్‌కళ్యాణ్ గురించి పెద్దగా మాట్లాడేందుకు ఏమి లేదని, చంద్రబాబు కూర్చో అంటే కూర్చోవడం, నిలబడడం అంటే నిలబడడం పవన్ నైజమని పేర్కొన్నారు. 2014లో కూడ ఇవే మాటలు చెప్పారన్నారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. ఇంకా ఏమైనా మంజూరుకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. కొన్ని సంక్షేమ పథకాలు ఏవైనా ప్రజల్లోకి అందుబాటులో లేకుంటే వాటిని ప్రజలకు చేరువయ్యే విధంగా అన్ని పథకాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దత్తపుత్రుడు చంద్రబాబును కలిసి ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఖర్చు చేసి ప్రజల మన్ననలను పొందుతున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు తోకపార్టీలు, ఎల్లో మీడియా ద్వారా విమర్శించడం దారుణమన్నారు. ప్రభుత్వం నుంచి నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయంటే పారదర్శకత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. స్థానిక వైసిపి నాయకులు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచని కలుపుకుని ఈ గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు దళవాయిపల్లె పంచాయతిలో పాల్గొనడంతో ఈ కార్యక్రమానికి కొంత విజయవంతమైందని చెప్పవచ్చు. పుల్లంపేట మండలం నుంచి వైసిపి కార్యకర్తలు, చాలామంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపితో సహా ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి, వైఎస్ఆర్‌సిపి నాయకులు రామనాథం, కొల్లం గంగిరెడ్డి, ఎర్రబాబు మల్లికార్జునరెడ్డి, ఇంకా 5 మండలాల నుంచి వచ్చిన వైఎస్ఆర్‌సిపి నాయకులు, మండల నాయకులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, మంచి పోషకాహారాన్ని అందిస్తుంది

- ఎంఈవో మూరతోటి సునీల్‌కుమార్

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 27ప్రభాతవార్త:



బి.కోడూరు మండలం అయ్యవారిపల్లె ఎస్సీ కాలనీలో ఎంపిపి పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం హెచ్ఎం పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంఈవో మూరతోటి సునీల్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా మంచి పోషణ కలిగిన ఆహారాన్ని అందిస్తుందన్నారు. అంతేకాకుండా తల్లి తండ్రులకి విద్యార్థులు చదువులు భారం కాకూడదనిఅమ్మఒడి కూడా రూ.13000 మీకు వస్తుందన్నారు. పిల్లలు పట్ల మీరు జాగ్రత్తలు తీసుకొని ఇంటి దగ్గర సాయంత్రం వేళలో మీరు చదివించాలని తల్లిదండ్రులకు ఆయన సూచించా రు. పాఠశాల హెచ్ఎం పిచ్చిరెడ్డి, తోటి సహ ఉపాధ్యాయుడు బాబురావు వారి యొక్క మంచి మనస్సుతో ప్రతి సంవత్సరలాగే ఈ సంవత్సరం కూడా పాఠశాలలోని విద్యార్థులకు దాదాపు ఒక్కక్క కిట్ ధర రూ.350తో 22 మంది విద్యార్థులకు ఎంఈవో చేతుల మీదుగా అందించారు. పిల్లల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ సత్యరాజు, ఇన్నయ్య, సిఆర్‌పి శ్రీను,

## అనాధ వృద్ధులకు చేయూతనిస్తాం



బద్వేలు అర్బన్, జూన్ 27 ప్రభాతవార్త :

అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయం సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, వైస్ ప్రెసిడెంట్ రాగల శ్రీనివాసులు మరియు రామకృష్ణ మెడికల్ స్టోర్ కుప్పం సుధాకర్, మనోజ్ మెడికల్ స్టోర్ మాలేపాటి సుధాకర్, ఆవోపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ యల్లనూరు వెంకటరమణ, పబ్బతి సత్యనారాయణ అన్నారు. మంగళవారం దేవాలయం అర్చకులు పూజారి వీరేశాచార్యులు 20వ జన్మదిన సందర్భంగా తెలుగు గంగ కాలనీలోని అనాధ వృద్ధులకు స్వీట్లు, తినుబండారాలు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు ప్రతి ఒక్కరూ దయా హృదయంతో ముందుకొచ్చి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూజారి వీరేశాచార్యులు పుట్టిన రోజును అనాధ వృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణ, సర్వేయర్ పెంచలయ్య, బయన వెంకట సుబ్బయ్య, బండారు సురేష్ బాబు, వల్లంకొండు ధనలక్ష్మి, అనీత్, పత్తి హరీష్, పూజారి మురళీధర్ శర్మ, నవీన్ శర్మ, రామాంజనేయాచారి, చెక్కా అనీల్, బంటి, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే అభివృద్ధి

- ఎంఈవో-2 శ్రీనివాసులు

సంబేపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బొగ్గులవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఈవో-2 శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రతి పేరెంట్ కనీసం రెండు గంటల పాటు రాత్రి సమయంలో టీవీ, సెల్‌ఫోన్లు బంద్ చేయాలని ఆయన తెలిపారు. ఆ సమయంలో విద్యార్థులను చదివించాలని సూచించారు. అనంతరం ఎంఈవో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, రాగి జావా, ఆణిముత్యాలు, ప్రతి విద్యార్థికి పుస్తకాలు, బెల్టు అన్ని అందుతున్నాయా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.తిరుపాల్ నాయక్, నల్లమల రామానుజులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ఇంటింటికి ఆర్థిక రక్షణ కవచం

- ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం ఇంటింటికి ఆర్థిక కవచమని ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓబులవారిపల్లె మండలం ఎల్లాయిపల్లి పంచాయతీలోని అరుంధతీవాడ, హరిజనవాడ తదితర గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు అనేక సంక్షేమ ఫలాలు ఇంటింటికి అందుతున్నాయా లేదా ఏవైనా ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయా అన్న విషయంపై ఇంటింటా కలియ తిరిగి సమస్యల పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎండీవో విజయారావు, తహసీల్దార్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి అధ్యక్షతన పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించి జగనన్న సురక్ష పథకం ద్వారా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూస్తామన్నారు. జగనన్న ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సుకుమార్, ఆళ్ల ఈశ్వరయ్య, వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ట్రస్ట్ సహకారంతో విద్యా సామాగ్రి వితరణ

పేద విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ చేయూత అభినందనీయం

- ఎంఈవో, డిప్యూటీ డిఎంహెచ్‌వో



బద్వేలు, జూన్ 27 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు గత 7 సంవత్సరాలుగా బద్వేలు ప్రాంతంలో అనేక పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అందించని విద్యా సామాగ్రిని తిరుమల ట్రస్ట్, బెంగుళూరు వారి సహకారంతో విద్యా సామాగ్రిని వితరణ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని బద్వేలు మండల విద్యా శాఖాధికారి పిల్లి నాగరాజ, డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి, ఆర్య వైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం భారతి అన్నారు. మంగళవారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపాలెం ఎంపీయుఎస్ పాఠశాలలో చదువుతున్న 120 మందికి పైగా విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో నోట్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేళ్లు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి పిల్లి నాగరాజ, డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు లు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యా దానం చాలా గొప్ప దానం అని, ఎంత సంపద ఉన్నా విద్యార్థులకు సహాయం చేయాలన్న గొప్ప మనసు లేని వారు ఎందరో ఉన్నారని, అయితే విద్యా సామాగ్రి వితరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడిన వారవుతారని గమనించిన తిరుమల ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను గుర్తించి వారికి విద్యా సామాగ్రి వితరణ చేయడం చాలా సంతోషకరం అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చి మంచిగా చదువుకొని మరెంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యా సామాగ్రి వితరణ కార్యక్రమానికి విచ్చేసిన పలువురికి పాఠశాల హెచ్ఎం భారతి, గణిత ఉపాధ్యాయులు పాలా శ్రీనివాసులు రెడ్డి, ఖాసింపీరా, శ్రీనివాసులు, పి.అనురాధ, విజయశ్రీ,ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంఈవో పిల్లి నాగరాజా పాఠశాల రికార్డులను పరిశీలించి తిరుమల ట్రస్ట్ వారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే డిప్యూటీ డిఎం హెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు పిడతల రవి కుమార్ విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం

ఆర్‌డిఒ భాస్కర్

రాజంపేట అర్బన్, జూన్ 27 ప్రభాతవార్త



ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో సర్వే చేస్తున్నట్లు రాజంపేట ఆర్‌డిఒ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లపాక, బోయనపల్లె గ్రామ పంచాయతిల్లో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఇళ్లకు వెళ్లిన సందర్భంగా స్వయంగా ఆర్‌డిఒ, తహశిల్దారులు ఇంటి యజమానులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమస్య ఏదైనా గుర్తించి పరిష్కరించడమే కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేష్, బోయనపల్లె పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, పలువురు వాలంటీర్‌లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

